క్లుప్తంగా

రెండు పూటలా పనిచేయాలి



వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ రమణమూర్తి

గంట్యాడ: ఉపాధి పనులను రోజూ రెండు పూటలా చేయాలని ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి వేతనదారులకు సూచించారు. నందాం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆయన పరిశీలించారు. వేతనదారుల మస్టర్ల సీట్లను తనిఖీ చేశారు.ఉపాధి సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం అందుతుందని వేతనదారులకు చెప్పారు. ఆయన వెంట నరవ, నందాం పంచాయతీల కార్యదర్శులు వై.రమణ, సత్యవతి ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థులకు ప్లాంక్‌లు అందజేస్తున్న చంద్రశేఖర్

బొండపల్లి: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు బోడసింగిపేటలో ఉన్న సాయిసిద్దార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ శీరంరెడ్డి చంద్రశేఖర్ పరీక్ష సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. జిల్లాలోని 72 ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 7వేల మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయనున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పబ్లిక్ పరీక్షలు రాసి, మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయపురాజుపేటలో వైద్యశిబిరం



శిబిరంలో వైద్యసేవలందిస్తున్న డాక్టర్ సుబ్బారావు

కొత్తవలస: మండలంలోని అప్పన్నపాలెం గ్రామం సమీపంలో ఉన్న జిందాల్ స్టెయిన్‌లెస్ స్టీల్ కర్మాగారం వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్)లో భాగంగా రాయపురాజుపేట గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు తెన్నేటి సుబ్బారావు 45మందికి వివిధ వైద్యపరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కర్మాగారం ప్రతినిధులు గోపాలకృష్ణ, వనుం సన్యాసినాయుడు, మాట్లాడుతూ కర్మాగారం చుట్టుపక్క గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తుండడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామపెద్దలు దుక్క కన్నబాబు, కోన రాంబాబు, బొట్ట రాము,తదితరులు పాల్గొన్నారు.


పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



గంట్యాడ: బోనంగిలో పశువులకు టీకాలు వేస్తున్న ఏడీ కృష్ణ

పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా టీకాలు వేస్తున్నామని పశుసంవర్ధక శాఖ ఏడీలు డాక్టర్ ఆర్.శారద, డాక్టర్ రెడ్డి కృష్ణ చెప్పారు. చీపురుపల్లి మండలంలోని రావివలస, అలజంగి తదితర గ్రామాల్లో 400 పశువులకు ఏడీ శారద శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. గంట్యాడ మండలంలోని బోనంగిలో ఏడీ రెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. అలాగే మెరకముడిదాం మండలంలోని గర్భాం గ్రామంలో పశువైద్యాధికారి సీహెచ్. హైమావతి పశువైద్య సిబ్బందితో కలిసి 594 పశువులకు బ్రూసెల్లోసిస్, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

– చీపురుపల్లి/గంట్యాడ/ మెరకముడిదాం



చీపురుపల్లి: రావివలసలో టీకాలు వేస్తున్న ఏడీ డాక్టర్ శారద



ఆయిల్‌పామ్ సాగు.. లాభాలు బాగు

- ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి కనబరుస్తున్న రైతులు
- తక్కువ పెట్టుబడితో అధిక లాభం
- ఎకరానికి 8 నుంచి10 టన్నుల దిగుబడి
- టన్ను ధర రూ.20,050
- అంతర పంటలుగా కూరగాయలు ఇతర పంటల సాగు



గజపతినగరం మండలంలోని పాతశ్రీరంగ రాజపురంలో ఆయిల్‌పామ్ తోట

గజపతినగరం వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ పరిధిలో ఆయిల్ పామ్ సాగు వివరాలు

మండలం	సాగువిస్తీర్ణం
గజపతినగరం	38 హెక్టార్లు
మెంటాడ	220 హెక్టార్లు
బొండపల్లి	10 హెక్టార్లు
దత్తిరాజేరు	82 హెక్టార్లు

గజపతినగరం: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను తెచ్చిపెట్టే పంటల్లో ఆయిల్‌పామ్ సాగు ఒకటి. ఈ పంట సాగుకు రైతులకు లాభాలను తెచ్చిపెడుతోంది. ప్రభు త్వం ఉచితంగా మొక్కలు, రాయితీపై డ్రిప్ పరికరాలు అందించడం, ఏటా సాగు ఖర్చులకు సహాయం అందిస్తుండడంతో రైతులు ఈ పంట సాగుపై ఆసక్తి చూపిస్తున్నా రు. గజపతినగరం వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ పరిధిలో ఒకప్పుడు వరి, ఇతర సాంప్రదాయ పంటలనే సాగు చేసే రైతులు వాటికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ తోట ల పెంపకానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం గజపతినగరం సబ్‌డివిజన్ పరిధిలోని గజపతినగరం, మెంటా డ, బొండపల్లి దత్తిరాజేరు మండలాల్లో 350 హెక్టార్లలో ఈ పంటను సాగు చేస్తున్నారు.సాధారణంగా మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి వస్తుంది. ఎకరానికి 8 నుంచి 10 టన్నుల గెలల వరకు దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నా



మరుపల్లిలో ఆయిల్‌పామ్ మొక్కల్లో అంతర పంటగా సాగులో ఉన్న క్యాబేజీ పంట

యని, టన్ను ధర రూ.20,050 పలుకుతోందని ఉద్యానవ నశాఖ అధికారులు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే పంట కోత ప్రారంభమైంది. కొత్తగా ఈపంట సాగు చేయాలనుకునే రైతులకు ఎకరా విస్తీర్ణానికి 37 నుంచి 50 మొక్కలు చొప్పున ఒకరైతుకు గరిష్ఠంగా 37 ఎకరాల పరిమితి వరకు ఉద్యాన వనశాఖ ఉచితంగా మొక్కలు, అలాగే 90 శాతం రాయి తీపై డ్రిప్ పరికరాలను అందిస్తోంది. పంట కోతకు రావడానికి పట్టే నాలుగేళ్ల కాలాన్ని నష్టపోకుండా రైతులు అంత ర పంటలుగా అరటి, మొక్కజొన్న, ఆకుకూరలు, కూరగాయలు, మిరప, అపరాలను సాగు చేస్తున్నారు. గజపతినగరం నియోజకవర్గంలో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు పంటను విక్రయించుకునేందుకు గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో ఉన్న 3ఎఫ్ ఆయిల్ మిల్స్, బొండపల్లి మండలంలో ఉన్న శాంతి ఆయిల్ మిల్లుతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

ఉచితంగా మొక్కలు



రైతులకు ఉచితంగా ఆయిల్ పామ్ మొక్కలను అందిస్తున్నాం. మొక్కలు కావాల్సిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను, ఉద్యానవనశాఖ అధికారులను సంప్రదించాలి. రైతులకు ఎకరానికి 37 నుంచి 50 మొక్కలు అందిస్తాం. రైతులు వన్‌బీ, ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా పుస్తకం, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలి.

– ఏ.రాజశేఖరం, గజపతినగరం హెచ్‌ఓ

వైభవంగా ఆలయ ప్రతిష్ఠోత్సవాలు



ముసిరాం గ్రామ సమీపంలో మూడురోజుల పాటు నిర్వహించనున్న ఉత్తరాంధ్ర కనకదుర్గమ్మ (తోటలో దుర్గమ్మ)ఆలయ ప్రతిష్ఠోత్సవాలు రెండో రోజు శనివారం వైభవంగా సాగాయి. వేద పండితులు అంపోలు ఉమామహేశ్వరశర్మ, తదితరులు 108 మంది దంప తులతో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, హోమాలు, నదీ జలాలతో అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు.

– కొత్తవలస

అమ్మకి పాదపూజ



జమ్మాదేవిపేట సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ యు.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం అమ్మకి పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.10వ తరగతి విద్యార్థినులతో ముందుగా సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం విద్యార్థినులు తమ తల్లుల పాదాలను ఇత్తడి పల్లాల్లో కడిగి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పబ్లిక్ పరీక్షలకు అవసరమైన విద్యాసామగ్రిని తల్లుల చేతులు మీదుగా విద్యార్థినులకు అందజేశారు. తుని గురుకుల పాఠశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డి.సత్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

–లక్కవరపుకోట

నెలాఖరుకు లక్ష్యం చేరుకోవాల్సిందే



సబ్ రిజిస్ట్రార్ తవిటయ్యకు సూచనలు చేస్తున్న జిల్లా ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ రామలక్ష్మి

గజపతినగరం రూరల్: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ పి.రామలక్ష్మి శనివారం సందర్శించారు. కార్యాలయంలో రికార్డులు రిజిస్ట్రేషన్ ల ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా సబ్ రిజిస్ట్రార్ ఎస్.తవిటయ్యతో ఆమె మాట్లాడుతూ 2024–2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గజపతినగరం రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో రిజిస్ట్రేషన్‌ల ద్వారా సంపాదించాల్సిన ఆదాయం రూ.30 కోట్లుగా ప్రభుత్వం లక్ష్యం పెట్టిందని, ఇప్పటి వరకు రూ.26కోట్లు చేరుకున్నామని, నెలాఖరులోగా మిగిలిన లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. భూముల విలువ పెరిగిన తర్వాత రిజిస్ట్రేషన్లు పెరిగాయన్నారు. క్రయ,విక్రయదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలందిస్తున్నామని ఆమె చెప్పారు.

లెక్కలు ఫుల్.. ఖజానా నిల్



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రమణ

గజపతినగరం: రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ లెక్కలు ఫుల్..ఖజానా నిల్ అన్న తీరుగా ఉందని సీపీఐ జిల్లా సెక్రటరీ ఒమ్మి రమణ ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు చెప్పారని, బడ్జెట్ చూస్తుంటే వాటిని అమలు చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేనట్లు ఉందన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, రైతుభరోసా పథకాలకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించలేదని, నిరుద్యోగభృతి , మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆడబిడ్డ నిధి(18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1,500) పథకాలకు రూపాయి కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అప్పులు చేశారని కూటమి నాయకులు పదేపదే ప్రచారం చేశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే లక్ష కోట్ల రూపా యలు అప్పు చేసిందని మండిపడ్డారు. సీపీఐ నాయకులు నారాయణరావు, శ్రీను, ఆదినారాయణ, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులు సంఘటితంగా ఉండాలి

కొత్తవలస: నాయీబ్రాహ్మణ కులస్తులు సంఘటితంగా ఉంటూ ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాబట్టుకోవాలని మండల నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు వి.శంకరరావు, టి.అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణ సేవా సంఘం భవనంలో సంఘం సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు మాట్లా డుతూ మండలంలోని నేటి వరకు షెలూన్ షాపులకు గురువారం సెలవు ఉండేదని, ఇక నుంచి మంగళవారానికి మారుస్తున్నట్లు తెలిపారు.నాయీబ్రాహ్మణుల వృత్తిలోకి కార్పొరేట్ సంస్థలు అడుగు పెడుతున్నాయని వారితో పోటీపడేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. సంఘం ఉపాధ్యక్షుడు ఆర్.ప్రసాద్, కోశాధికారి పి.కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సందడే..సందడి



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

వేపాడ: సోంపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, పదోతరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలు హెచ్‌ఎం బి.పి.ఏ.రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలతో సందడి చేశారు. పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రీఫైనల్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎర్నమ్మ, శిరీషలకు బహుమతులు అందజేశారు. సీనియర్ విద్యార్థుల సహకారంతో శుభతిథి భోజనాలు ఏర్పాటు చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న సీఐ జి.ఏ.వి.రమణ

గజపతినగరం: ప్రతీ విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గజపతినగరం సీఐ జి.ఏ.వి.రమణ సూచించారు. ఓపెన్ హౌస్‌లో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ప్రాథమిక హక్కులు, విధులు, బాలికలు, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసుల విధులను వివరించారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిం చారు. ఎస్ఐ కె.లక్ష్మణరావు, హెచ్‌ఎం సీహెచ్.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

పోలవరం ఎడమ కాలువ డిజైన్ మార్చాలి

వేపాడ: పోలవరం ఎడమ కాలువ డిజైన్ వల్ల వేలాది మంది రైతులు నష్టపోతారని, ఆ డిజైన్ మార్చాలని పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ డిమాండ్ చేశారు. వేపాడ, ఎల్.కోట మండలాల్లో శనివారం ఆయన పర్యటించి రైతులతో మాట్లాడారు. పోలవరం ఎడమ కాలువ డిజైన్ మార్చాలని ఇదివరకే గ్రామసభల్లో రైతులు తీర్మానాలు చేసి అధికారులకు అందజేశారని, ప్రభుత్వం వాటిని పరిగణలోకి తీసుకుందో లేదో అధికారులు చెప్పాలన్నారు. డిజైన్‌లో ఉన్న భూములు అమ్మకాలకు కొనుగోలుకు వీలు లేకుండా చేయడం వల్ల పిల్లల వివాహాలు, ఇతర అవసరాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2017లో రైతులు సాగు నీటి అవసరం కోసం చేసిన ప్రాజెక్టు రూపకల్పనకు నేటి డిజైన్‌కు వ్యత్యాసం ఉందన్నారు. రైతులకు సాగునీరు అందించాలంటే రైవాడ,తాటిపూడి జలాశయాలను నుంచి ఇచ్చి, విశాఖ వాసులకు పోలవరం నుంచి అవసరమైనంత నీరు ఇవ్వవచ్చు కదా అని ప్రశ్నించారు.ఆయన వెంట పోరాట కమిటీ నాయకులు జక్కాన సింహాద్రిఅప్పడు, ఎల్.కోట మాజీ ఎంపీపీ జక్కాన కన్నబాబు, నక్క కృష్ణ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర



కనకమహాలక్ష్మి అమ్మవారు

చీపురుపల్లి: కోర్కెలు తీర్చే కల్పవల్లి, చీపురుపల్లి ప్రజల ఇలవేల్పు కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర ఆదివారం ప్రారంభం కానుంది. ఆది, సోమ, మంగళవారం మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతరకు దేవదాయశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆదివారం తెల్లవారు జాము నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయి. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరు డీఎస్పీ లు, 8మంది సీఐలు, 30 మంది ఎస్ఐలతో పాటు మరో 500 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధుల్లో ఉంటారని ఎస్ఐ ఎల్.దామోదరరావు శనివారం తెలిపారు.

వాహనాల దారి మళ్లింపు

మూడు రోజుల జాతరలో చీపురుపల్లి నుంచి లావేరు వైపు వెళ్లి, వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నామని ఎస్ఐ చెప్పారు.లావేరు రోడ్డులోని గెడ్డ మిల్లు జంక్షన్ నుంచి రావివలస రోడ్డులో తోటపల్లి కాలువ మీదుగా వాహనాల రాకపోకలు సాగించాలన్నారు. శ్రీకాకుళం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు పుర్రేయవలస జంక్షన్ వద్ద ఉంటాయని, ప్రజలు గమనించాలని సూచించారు.



కోర్టు ఆదేశాలను అమలు చేయరా..?



ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఎంపీడీఓకి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

- సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు

లక్కవరపుకోట: రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను కూడా అధికారులు బేఖాతరు చేస్తున్నారని, హైకోర్టు ఆదేశాలను కూడా అమలు చేయరా అని మండల పరిషత్ సభ్యులు నిలదీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభకు అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. శాఖల వారీగా సమస్యలు, చేపడుతున్న పనులపై చర్చించారు. ఎంపీపీతో పాటు పలువురు ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్‌లు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ దురుద్దేశంతో వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో పనిచేస్తున్న మండలంలోని 13మంది వీఓఏలను తొల గించారని గుర్తు చేశారు. వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించగా కొట్యాడ,రేగ,తలారి గ్రామాల వీఓఏలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆర్డర్లు ఇచ్చిందని సభకు వివరించారు. కోర్టు ఆదేశాలను ఎందుకు ఇప్పటి వరకు అమలు చేయలేదో చెప్పాలని ఎంపీటీసీ సభ్యులు ఏపీఎం శ్రీనివాసరావుని ప్రశ్నించారు. ఏపీఎం స్పందిస్తూ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారిని విధుల్లోకి తీసుకుంటా మని బదులిచ్చారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పనులపై చర్చ జరుగుతుండగా చందులూరు ఎంపీటీసీ సభ్యుడు యడ్ల కిశోర్ మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండా పనులు చేస్తున్నారని, ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుండ గానే కొన్ని పనులు ప్రారంభించారని, అలా ఎలా చేస్తారని పీఆర్ జేఈ వీరలక్ష్మిని ప్రశ్నించారు. జేఈ స్పందిస్తూ పనులన్నింటి కీ అనుమతులు ఉన్నాయని బదులిచ్చారు. ఉపాధి హామీ పథకం పనులను పంచాయతీల తీర్మానం లేకుండా చేయడం దారుణమని పలుగ్రామాల సర్పంచ్ లు వాపోయారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, పనుల్లో స్థానిక సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని, వెండర్ విధానంలో చేసిన పనులపై విచారణ చేయాలని ఎంపీపీతో కలిసి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీఓ సింగంపల్లి అప్పారావుకి వినతిపత్రం అందజేశారు.అలాగే గనివాడ పంచాయతీ కార్యదర్శి సింగపల్లి సత్య నారాయణ బదిలీపై వచ్చి విధుల్లోకి చేరకముందర తేదీతో కొన్ని పనులకు పంచాయతీ తీర్మానం చేసినట్లు సంతకాలు చేశార ని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను కోరారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతిని ధులకు తగిన గౌరవం ఇవ్వాల్సిందేనని అన్నారు. పంచాయతీల్లో చేపట్టే పనులన్నింటికీ పంచాయతీల తీర్మానం ఉండా లని అన్నారు. వైస్ ఎంపీపీలు ఎం.శ్రీనురాజు,ఆవాల శ్యామల, తదితరులు పాల్గొన్నారు.



వీఓఏల తొలగింపుపై వెలుగు ఏపీఎం శ్రీనివాసరావుని నిలదీస్తున్న సభ్యులు

